కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 28 నవంబర్ 2023 8 పేజీలు



## వేములవాడకు పోటెత్తిన భక్తులు

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)

# మోదీ గ్యారంటీ అంటే...
# గ్యారంటీగా పూర్తి అయ్యే గ్యారంటీ



- హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో కేసీఆర్‌కు ట్రైలర్ చూపించారు
- తెలంగాణలో తొలిసారి బిజెపి సర్కార్ రానుంది
- వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో మళ్లీ కేంద్రంలో మోదీ సర్కార్‌కే పట్టం
- కాంగ్రెస్ వస్తే ప్రతి సంక్షేమ పథకంలో దోపిడీ జరుగుతుంది
- కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మళ్లీ కేసీఆర్ ను గద్దె ఎక్కించడమే
- కరీంనగర్ సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



సూర్య కరీంనగర్ ప్రతినిధి




## తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకే... మీ ఓటు వేయాలి

- కాంగ్రెస్ హస్తం దరిద్రాలకు నేస్తం
- రైతుబంధు ఆపిన సన్నాసులకు బుద్ధి చెప్పాలి
- మిగిలిన రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తాం
- హుజురాబాద్ రోడ్ షో లో కేటీఆర్

సూర్య, హుజురాబాద్

ఇప్పుడు జరిగే ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదని, రాజకీయ పార్టీల మధ్యనే, మీరు వేసే ఓటు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం మంచి మార్పు కోసం వేయాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కే. తారకరామారావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలు జరిగే సమయంలో మంచి పార్టీకి ఓటు వేయాలని, ఆలోచించకుండా ఓటు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి (మిగతా 2లో)





## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బంది ఏర్పాట్లు చేపట్టాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అసెంబ్లి ఎన్నికల పోలింగ్ కొరకు జిల్లాల్లో పకడ్బంది ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అసెంబ్లీ



ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర సమీక్షించు కోవాల న్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల (మిగతా 2లో)



# మోదీ గ్యారెంటీ అంటే... గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మోదీ గ్యారెంటీ అంటే... గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ అని..హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఫాంహౌజ్ సీఎం కేసీఆర్ కు ట్రైలర్ చూపించిన కరీంనగర్ గడ్డ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఖేల్ ఖతం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రసంగించిన మోదీ కేసీఆర్ సర్కార్, కాంగ్రెస్ పై నిప్పులు చెరిగారు. మరోవైపు బిజెపి వల్ల తెలంగాణకు చేకూరిన ప్రయోజనాలను వివరిం చారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ శుభాభినందనలు..." అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించినారు. మోదీ మాట్లాడుతూ యావత్ తెలంగాణ.... పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా... నేను ఎక్కడకు పోయినా తెలంగాణ అంతా ఒక్కటే మాట చెప్తోంది... తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని అన్నారు.బిజెపి ప్రభుత్వంలో తొలి సీఎం బీసీ వర్గం నుంచే ఉంటారని బిజెపి హామీ ఇస్తుంది... వచ్చే 5 సంవత్సరాలు తెలంగాణ ప్రగతి కోసం చాలా ముఖ్యమైనవి... ఎందుకంటే తెలంగాణ వయస్సు 10 సంవత్సరాలు.... 5 ఏళ్ల తర్వాత 15 ఏళ్లు అవుతుంది... 10 ఏళ్ల తర్వాత 5 ఏళ్లు పిల్లలకు ఎంత ముఖ్యమో... ఈ 5 ఏళ్లు తెలంగాణకు చాలా ముఖ్యమైనది.ఇప్పుడు తెలంగాణలో ప్రయోగం చేయలేం... పొరబాటు చేయలేం... తెలంగాణను దాని అదృష్టానికి దానిని వదలలేం... అందుకే తెలంగాణకు బిజెపి ప్రభుత్వం చాలా అవసరం అని అన్నారు.తెలంగాణలో పరివర్తన కనిపిస్తోంది... ఇక్కడ మార్పు నిశ్చయం... ప్రజలు బీఆర్ఎస్ ను పరుగెత్తిస్తారు... కాంగ్రెస్ ను అడ్డుకుంటారు...కాంగ్రెస్, కేసీఆర్ ప్రజలను మోసం చేసేందుకు ఎలాంటి అవకాశం వదిలిపెట్టవు.కాంగ్రెస్ సభ్యులకు గ్యారెంటీ లేదు.వాళ్లు ఎప్పుడైనా బీఆర్ఎస్ లో చేరుతారు. అందుకే ఎవరూ కాంగ్రెస్ కు ఓటేయరు... కాంగ్రెస్ కు ఓటు వేయడం అంటే మళ్లీ కేసీఆర్ ను గద్దె ఎక్కించడమే... అందుకే పొరబాటున కూడా కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు... మార్పునకు ఒకటే మందు... కమలం బటన్ నొక్కాలి... బిజెపిని గెలిపించాలని కోరారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మొత్తం తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తుంది.. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం మోదీ సర్కార్ నిధులు ఇచ్చింది.. కానీ కేసీఆర్ సర్కార్ అడ్డుకుంది... కేసీఆర్ కరీంనగర్ ను లండన్ చేస్తానని తప్పుడు వాగ్దానం చేశారు... కానీ బిజెపినే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుంది అని అన్నారు.కేసీఆర్ సాగునీటి పేరుతో పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారు... కాళేశ్వరం అవినీతి గురించి తెలంగాణనే కాదు... యావత్ దేశం తెలుసు... అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ కు తగిన శిక్ష పడాలా... వద్దా...? అని ప్రశ్నించారు. తెలంగాణకు బీఆర్ఎస్ సర్కార్ కాదు... కాంగ్రెస్ సర్కార్ కాదు.... తన గ్యారెంటీలను పూర్తి చేసే బిజెపి సర్కార్ తెలంగాణకు కావాలని అన్నారు. కేసీఆర్ కు మూడనమ్మకాలు ఎక్కువ... మోదీని ఎదుర్కుంటే నీ సంపద మొత్తం పోతుందని ఎవరో చెప్పారు... అందుకే నాకు ఎదరుపడడం లేదు... ఇలాంటి మూఢనమ్మకాలున్న వ్యక్తి తెలంగాణ లాంటి ఆధునిక సమాజం ఉన్న రాష్ట్రానికి అవసరమా...? అని అన్నారు.బిజెపి ప్రభుత్వం వచ్చాక... లిక్కర్ స్కాం దర్యాప్తు వేగవంతమవుతుంది.... కేసీఆర్ కు చెమటలు పట్టిస్తుంది... బిజెపి మాత్రమే బీఆర్ఎస్ కు బుద్ధి చెప్తుంది... వాళ్లు దోచుకున్న సొమ్ము కక్కిస్తుంది అని అన్నారు.పొరబాటున కానీ కాంగ్రెస్ వస్తే... వాళ్లకు తెలంగాణ ఏటీఎం అవుతుంది... తెలంగాణ కొన్నేళ్లు వెనక్కుపోతుంది... కాంగ్రెస్ వస్తే ప్రతి సంక్షేమ పథకంలో దోపిడీ జరుగుతుంది... మీకు నా విన్నప్పం.... ఒక రోగాన్ని తగ్గించేందుకు మరొక్క రోగాన్ని తెచ్చుకోవద్దు... అభివృద్ధిలో వెనక్కు పడిన తెలంగా ణను కాంగ్రెస్ మరింత భ్రష్టు పట్టిస్తుంది... మీరు బిజెపిపై భరోసా.. మోదీపై భరోసా చూపండి అని అన్నారు.వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో మళ్లీ మోదీ సర్కార్ కే పట్టం కట్టనున్నారు... ఇక్కడ బిజెపి ప్రభుత్వం ఏర్పడితే... తెలంగాణ అభివృద్ధికి నాకు సపోర్ట్ వస్తుంది... అందుకే బిజెపిని గెలిపించండనీ కోరారు.

# తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకే..... మీ ఓటు వేయాలి

*(మొదటి పేజి తరువాయి)*

నెట్టబడుతుందని అన్నారు. మార్చి పోతే సెప్టెంబర్ అన్నట్లుగా మళ్లీ రాసే పరీక్షలు ఇవి కావని, రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలని అన్నారు. సోషల్ మీడియాలో ఇతర పద్ధతుల్లో అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపిల మాటలు నమ్మి మోసపోతే రాష్ట్రంలో తిరిగి కరెంట్ కష్టాలు వస్తాయని, కాంగ్రెస్ హస్తం మన దరిద్రాలకు నేస్తం లాంటిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు నుండి ఐదు గంటల మాత్రమే కరెంటు ఇస్తామని వాళ్లు స్పష్టం చేస్తున్నారని, ఇన్నాళ్లు పడిన కరెంటు కష్టాలు తిరిగి తెచ్చుకుందామని ఆయన ప్రశ్నించారు. 55 ఏళ్లు మన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులు పెట్టిందని, బలవంతాన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లను కలిపి చోద్యం చూసిందని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ చేసిన తప్పు వల్ల 56 సంవత్సరాల పాటు నష్టపోయామని, ఉద్యమాల వల్ల తిరిగి తెలంగాణ కేసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని అన్నారు. సుమారు పది సంవత్సరా లుగా రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. దేశంలో, ఏ రాష్ట్రంలో లేని రైతుబంధు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి రైతన్నలను ఆదుకుంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతు బంధు నగదు పంపిణీ అడ్డుకోవడానికి లేఖ రాశారని అన్నారు. అలాంటి రైతు ద్రోహి కాంగ్రెస్ పార్టీకి రైతన్నలు బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దరిద్రపు కాంగ్రెస్ మళ్ళీ మన నెత్తిన పెట్టుకుందామా అని ఆయన ప్రజలను ప్రశ్నిం చారు. కాంగ్రెస్ అధికారలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికీ కరెంటు కష్టాలు ఉన్నాయని, దానికి ఉదాహరణ కర్ణాటక రాష్ట్రం అని అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు తీసివేస్తారని, తిరిగి పట్వారి వ్యవస్థ వచ్చి ప్రజలు ఇబ్బంది పడతారని, ధరణి స్థానంలో భూమాత అనే పద్ధతి పెడతారని చెబుతున్నారని, దీని వల్ల రైతులు ఇబ్బంది పడతారని అన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి చేసిన సీఎం కేసీఆర్ మాత్రం దానికి అంగీకరించడం లేదని, బిజెపికి ఓటు వేస్తే మళ్లీ మోటర్లకు మీటర్లు పెట్టాల్సి వస్తుందని అన్నారు. బీడీలు చేసే మహిళలకు మన రాష్ట్రంలోనే పింఛన్లు ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్ ధన్ ఖాతాలు తెలిసిన వారి బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పారని, ఇప్పటికి ఒక్క రూపాయి కూడా ఖాతాల్లో వేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు తెగ నమ్ముతున్న బిజెపి ప్రభుత్వ అధినేత ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రకాల వస్తువుల ధరలను పెంచారని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే ప్రజలు ఆయనను ప్రియమైన ప్రధానమంత్రి అనకుండా పిరమైన ప్రధానమంత్రి అంటున్నారని ఆయన అన్నారు. ఎన్నో పనులు చేసిన సీఎం కేసీఆర్ కొన్ని పనులు పూర్తి చేయలేకపోయారని, దానికి అనేక సమస్యలు ఉన్నాయని, అన్నిటిని దాటుకొని పూర్తి చేస్తామని అన్నారు. పెట్టే వారిని ప్రజలు అడుగుతారని, అందుకే అక్కడక్కడ కొంత మంది తమకు పనులు జరగలేదని గులుగు తున్నారని, కానీ పనిచేసే వారిపైనే అలుగుతారని రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలు గులుగుడు..... గులువుడే.... టిఆర్ఎస్ కు ఓట్లు గుద్దుడు.... గుద్దుడే అని అంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములు ఉన్నవారికి త్వరలోనే పట్టాలు ఇవ్వనున్నట్లు సేవ్ కేసీఆర్ ప్రకటించారని ఆయన అన్నారు. రుణమాఫీ కానీ కొంత మందికి ఎన్నికల అయిన తర్వాత వడ్డీతో సహా వారి రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు పనిచేసే ప్రభుత్వ మైన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయడం ద్వారా దమ్ము చూపాలి.... దుమ్ము రేపాలని.... ఆయన పిలుపు నిచ్చారు. పనిచేసే వారికే పట్టం కట్టాలని, గాడిదలకు మేత వేసి ఆవులను పాలు ఇవ్వమంటే ఎలా అని ఆయన ఓటర్లను ప్రశ్నించారు.

**హుజురాబాద్‌ను సిరిసిల్ల మెజార్టీలో పోటీ పెడదాం....**

హుజురాబాద్ నియోజకవర్గం సిరిసిల్ల లా మార్పు చేయడానికి నిధులు కావాలని టిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి అడగగా సిరిసిల్ల ఓటర్లకు హుజురాబాద్ ఓటర్లకు పోటీ పెడతాం.... మెజార్టీలో ఎవరు గెలుస్తారో చూద్దామని కేటీఆర్ అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఇప్పటికి రైతుబంధు 11 సార్లు 70 లక్షల మంది రైతులకు వేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ కుట్రల వల్ల ఎన్నికల కమిషన్ ఆపివేయాలని ఉత్తర్వులు ఇచ్చిందని, ఆయన ప్పటికీ ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని, అప్పుడు రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడతాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ వైఖరి మూలంగా వేలాది మంది ఉద్యమకారులు ప్రాణాలు బలి తీసుకున్న బలిదేవత సోనియా గాంధీ అన్నారు. టిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకారం ప్రతి మహిళకు 3000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని, 400 రూపాయలకు సిలిండర్ ఆసరా పెన్షన్ 5 వేలకు పెంచడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ ని ఐదు లక్షల నుండి 15 లక్షల వరకు పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో భవిష్యత్తు కోసం టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అనే కోరారు. ఈ సమావేశంలో హుజురాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, సింగిల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి, లావణ్య, శాలిని రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, తాళ్లపల్లి శ్రీనివాస్, కుమారస్వామి, రమాదేవి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడకు పోటెత్తిన భక్తులు

**సూర్య వేములవాడ**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయా నికి కార్తీకపౌర్ణమి సోమవారం సందర్భంగా దర్శనానికి పోటె త్తారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయా నికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఏడు గంటల సమయం పట్టింది. ఆలయ పరిసరాల్లో భక్తులు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పట్టణంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బంది ఏర్పాట్లు చేపట్టాలి

*(మొదటి పేజి తరువాయి)*

ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందిం చాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికే తరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహిం చాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రతీ ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ బూత్ స్థాయి అధికారులతో వెంటనే పూర్తిచేయాలని, రిజిస్టర్ లో ముట్టినట్లు ధృవీకరణ నమోదు జరిగేలా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిచేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి, చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కె. మహేశ్వర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిత్రాలు



ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని బాండు రాసిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితేల ప్రణవ్

**సూర్య ఇల్లందకుంట**

## నేను ప్రజలను నమ్ముకున్న...

# బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ఊరుకో లీడర్ ను నమ్ముకున్నారు

## - మానకొండూరు బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

జరగబోయే ఎన్నికల్లో నేను మానకొండూరు నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్నానని, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఊరుకో నాయకుడిని నమ్ముకున్నాయని మానకొండూరు బిజెపి అసెంబ్లీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ అన్నారు. ఇల్లంతకుంట, తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆరెపల్లి మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు నమ్ముకున్న ఊరుకో లీడర్ ఏం చేస్తున్నాడనేది



ప్రజలకు అర్థమైందన్నారు. ఊరుకో లీడర్ తన వ్యక్తిగత స్వార్థం, స్వలాభం కోసం ఆరాట పడుతున్నాడు, రాజకీయ పబ్బం గడుపుకు ంటున్నారని , ప్రజల కష్టాలు సమస్యలు పట్టించు కోవడం లేదన్నారు. అలాంటి నాయకులను ప్రజలు విశ్వసించవద్దని, నేరుగా మీ బిడ్డగా మీకు అందుబాటులో ఉండే నన్ను జరగబోయే ఎన్నికల్లో ఆచరించాలని కోరారు. రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది మీరే , మీ బిడ్డగా నన్ను సాదుకుంటారో చంపకుంటారో మీ ఇష్టమని భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. మానకొండూరు నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, నియోజవర్గ సమగ్ర అభివృద్ధి కోసం లక్ష్యం, ఆశయంతో ఉన్న నాకు జరగబోయే ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని కోరారు. నియోజకవర్గానికి జరుగుతున్న చివరి ఎన్నికల్లో చివరి ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలవి మోసపూరిత హామీల నీ ప్రజలు వాటిని విశ్వసించవద్దన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచన



చేస్తుందని, ఆచరణ సాధ్యమయ్యే హామీలనే మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ చేపడతామన్న బిజెపికి బీసీ, ఎస్సీ సమాజం అండగా నిలవాలని కోరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, తిమ్మాపూర్ ,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, సంతోష్, చింతం శ్రీనివాస్ ,బుర్ర నరేష్, సిరిసిల్ల నరసయ్య, అల్లాడి రాఘవేందర్ రావు (చంటి) తదితరులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల ప్రణవ్ కు మద్దతు గా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఒక్కసారి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గిరవేన సాయిలు, కోమల్ రెడ్డి, శీలం లింగారెడ్డి, కొండాల్ రెడ్డి, యూత్ నాయకులు శీలం సురేందర్ రెడ్డి, ఉయ్యాల సంపత్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబు కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ కడిపికొండ తిరుపతిరెడ్డి అధ్వర్యంలో ఇంటింటికి, గడపగడపకు తిరుగుతూ ప్రతి ఓటర్ ను కలిసి చేతి గుర్తుకు ఓటేసి ప్రణవ్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈవీఎం ప్యాడ్లతో ప్రచారం నిర్వహిస్తూ ఓటు వేసే విధానం గూర్చి ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, సంపత్, తిరుపతి రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లైన్స్ క్లబ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో శాతవాహన కాలనీ రేకుర్తిలో మెడికల్ క్యాంప్ జరిగింది. ఇందులో భాగంగా ఉచిత డయాబెటిక్ పరీక్షలు, బీపీ పరీక్షలు, వెయిట్ పరీక్షలు చేయడం జరిగింది.ఇందులో 60 మందికి ఉచిత పరీక్షలు చేసి సలహాలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ అక్కనిపల్లి అజయ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ గంగాడి ప్రకాశ్ రెడ్డి,కార్యదర్శి లయన్ మానువాడ శంకర్ ,కోశాధికారి లయన్ ననువాలా గిరిధర్ రావు ,థర్డ్ వైస్ ప్రెసిడెంట్ రాములు, సభ్యులు లయన్ కస్తూరి మదన్మోహన్ ,లయన్ చంద్రారెడ్డి ,లయన్ మాన్వాడ వనజ, కాలనీ సభ్యులు ,పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మార్పు కోరుకుంటున్న ప్రజలు

### - కర్ణాటక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన చూసిన ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని కర్ణాటక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వొడితల రాజేశ్వర్ రావు మనువడు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలవడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ అన్నారు. తెలంగాణలోని వనరులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువులు ఆక్రమించుకుంటున్నారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఒకేసారి క్యాబినెట్ లో ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఇప్పటి వరకు 120 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. గృహ అవసరాల కోసం 200 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 70 నుంచి 75 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు. భారత్ జోడో యాత్రతోనే కాంగ్రెస్ పుంజుకుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కర్ణాటక ఎమ్మెల్సీ విజయ్ సింగ్, వొడితల శ్రీనివాస్ రావు, కిషన్ రావు, మధుసూదన్ రెడ్డి, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు వివరిస్తూ కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలము గొల్లపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు పింగిలి కృష్ణ రెడ్డి అద్వర్యంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆరు గ్యారెంటీలు వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పని చేయడం జరుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షుడు మల్లెతుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి జంగా రామకృష్ణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కర్ర మణికంట, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల మధు, గడ్డం మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వేల్పుల గణపతి, వెన్నం సుధాకర్ రెడ్డి,నీలం అది రెడ్డి,దేవా రాజు,జంగా రవీందర్ రెడ్డి,దూలం శంకర్ గౌడ్, కర్ర కొమురయ్య, కర్ర విజయ రావు,కాల్వ రాజు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమివేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంటలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు స్థానిక శివాలయంలో ఉదయం నుంచి భక్తులు కిక్కిరించారు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు దేవాలయ ప్రాంగణంలోని ఉసిరిక చెట్టు కింద వత్తులను వెలిగించారు. ఉసిరిక దీపాలను అర్చకులకు దానం చేశారు. స్థానిక గీతా మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు రామాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయం అయ్యప్ప స్వామి దేవాలయం ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు మహిళలు దీపారాధన చేశారు.



# కేసిఆర్ విధానాలతో ఎన్నారై లకు విలువ పెరిగింది

## - ఎన్నారైల మద్దతు బిఆర్ఎస్ కే - ఎన్నారైల సంఘం

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనుసరిస్తున్న విధానాలతో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉంటున్న తెలంగాణ బిడ్డలైన ఎన్నారై లకు విలువ పెరిగిందని, ఈ ఎన్నికల్లో ఎన్నారైలు తమ మద్దతు టిఆర్ఎస్ కు తెలుపుతున్నట్లు ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయకులు అనిల్ కూర్మాచలం అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ బిడ్డలుగా విదేశాల్లో గర్వపడుతున్నామని, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇంత కాలం మన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల గల్ఫ్ దేశంలో వెళ్లిన కార్మికులు అనేక కష్టాలు పడేవారని, వారిని ఆదుకోవడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధానాల వల్ల అవి తప్పని అన్నారు. గల్ఫ్ బాధితుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా కేసిఆర్ ప్రకటించారని అన్నారు. కేసీఆర్ విధానాల వల్లనే మన దేశంలో మిగతా రాష్ట్రాల కన్నా తెలంగాణ జివిస్డిపి పెరిగిందని, జిడిపి సైతం ఎక్కువ ఉందని అన్నారు. భవిష్యత్ పై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతుండడం వల్ల తెలంగాణ పరపతి పెరిగిందని అన్నారు. హైదరాబాద్ గొప్ప రాజధానిగా మారిందని, ఇక్కడ అనేక దేశాల నుండి తమ సంస్థలను పెద్దపెద్ద ప్రైవేటు కంపెనీలు స్థాపిస్తున్నాయని, దానికి సీఎం కేసీఆర్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ల వల్లనే సాధ్యం అయిందని అన్నారు. సమర్థ పాలన కేసిఆర్ లాంటి నాయకత్వం తెలంగాణకు అవసరమని, కేసీఆర్ కు పదవులు అవసరం లేదని, పదవుల కోసమే చేసేవారు వేరే వారిని అన్నారు. ప్రపంచ దేశాలలో ఉంటున్న పలువురు తెలంగాణ బిడ్డలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నామని ఆయన అన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే కేసిఆర్ మళ్ళీ సీఎం కావాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో మన రాష్ట్రంలో ముందుకు పోతున్న విషయాన్ని వివిధ దేశాల్లో ఉన్న ఎన్నారైలు గ్రహించారని



అన్నారు. ఐటీ ప్రొఫెషనల్ తిరిగి ఇండియాకు వస్తున్నారని, దానికి కారణం ప్రభుత్వ విధానాలేనని అన్నారు. టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు బంధు ఆపిన పాపం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దేనని, రైతు బాగును చూసి కాంగ్రెస్ ఓర్వలేక పోతుందని అన్నారు. రైతులు కాంగ్రెస్ పై కసి తీర్చుకోవాలని, ఈ నెల 30న వారికి డిపాజిట్లు రాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎన్నారైలు నవీన్ రెడ్డి, రమేష్, లక్ష్మారెడ్డి, సతీష్, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన్‌రెడ్డి గెలవాలనే తపనతో దిగజారుతున్నారు

## - నిజాలను వక్రీకరిస్తున్నారు - బి ఆర్ ఎస్ తోనే జగిత్యాల అభివృద్ధి - ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవన్ రెడ్డి ఎలాగైనా గెలవాలనే తపనతో దిగజారుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో నిజాలను వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని విమర్శించారు. మాస్టర్ ప్లాన్ లో గ్రామాలు లేవని, ఈ విషయంలో ఊరురా తిరుగుతూ మాస్టర్ ప్లాన్ కత్తి మెడ పై వేలాడుతుందని అబద్దాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలపై తాజాగా బాండ్ పేపర్



రాసి దేవుని గుడిలో పెట్టారని, ఆ నాడు ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ రాసి ప్రజలను మోసం చేస్తే నేడు జీవన్ రెడ్డి అదే తీరుగా వ్యవహరిస్తున్నారన్నారు. అరవింద్ డైరెక్షన్ లో అంకుల్ యాక్షన్ చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. జీవన్ రెడ్డి ప్రశ్నించే గొంతుక కు మరో రెండు సంవత్సరాలు ఎమ్మెల్సీ గా అవకాశం ఉంది అంటే రెండేళ్లలో చనిపోతారని అన్నట్టు వక్రీకరించారన్నారు. మరోసారి ప్రభుత్వ ఏర్పాటు, తన గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. మరోసారి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు నిర్మిస్తామని, రోడ్లు విస్తరిస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా జగిత్యాలను అభివృద్ధి చేస్తూ ఉంటే జీవన్ రెడ్డి అడుగడుగునా అడ్డు తగిలారని ఆరోపించారు. ఈ విషయాలు అన్ని ప్రజలు గమనించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, నాయకులు గాంగరాజం, మహేష్వర రావు,సురేందర్ నాయక్, కోల్‌శ్రీనివాస్, చిత్తరి శ్రీనివాస్, ఆంజనేయులు, గిరి, రాజేందర్, ప్రణయ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి మూలా నాదే.ప్రతి గడప నాదే

## - పోచమ్మ మీద ప్రమాణం చేస్తున్న సంవత్సరంలోపు కుడి కాలువ పనులు ప్రారంభిస్తా

## - బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని రామారావుపేట నాచుపల్లి, డబ్బుతిమ్మయ్యపల్లి, రాంసాగర్,హిమ్మత్ రావుపేట,శనివారంపేట, చింతల్లపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని కోరారు.నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారు.ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదు.పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు.మహానటి సావిత్రి, మహానటుడు కమలాసన్ వలె నటిస్తున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చూసి మోసపోవద్దు.అందరికీ అందుబాటులో ఉంటున్న.ఏ ఆపద వచ్చినా నేను అండగా నిలుస్తానని అన్నారు.60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కళ్యాణలక్ష్మీ ఎందుకు లేదు?24గంటల కరెంటు ఎందుకు లేదు?రైతు బంధు ఎందుకు లేదు?రైతు బీమా ఎందుకు లేదు?ఆసరా పెన్షన్లు ఎందుకు లేవు?కాంగ్రెస్, బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి.ప్రపంచంలోనే అతి పెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దబోతు ంది.తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్



ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉంది.కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలి. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను, మహిళలను ,అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కేసీఆర్ గారి కార్యదక్షతను తెలియజేస్తుంది.బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు.



## సూర్య జగిత్యాల

# అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని అభినవ శబరిమల వెలుగొందుతున్న అయ్యప్ప ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రామశర్మ నిర్వహణలో అయ్యప్ప స్వామి మూలవిరాట్టుకు పంచామృతాభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అయ్యప్ప ఆలయంలో సుమారు 150 మంది స్వాములు అయ్యప్ప దీక్షను స్వీకరించినట్లు ఆలయ గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురు స్వామి తెలిపారు. ఆలయంలో కార్తీక పౌర్ణమి నుండి జనవరి 14 సంక్రాంతి వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని, డిసెంబర్ 6వ తేదీన ఆరట్టు, 18వ తేదీన సుబ్రహ్మణ్య షష్టి, 27వ తేదీన అయ్యప్ప జాతర, జనవరి 1న లక్ష పుష్పార్చన, జనవరి 14న మకర విలక్కు వేడుకలు నిర్వహిస్తామని గురుస్వామి తెలిపారు

# వదంతులను ఖండించిన ఎమ్మెల్యే

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనపై వస్తున్న వదంతులు అవస్తవమని పత్రిక విలేకరుల సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల వారు కుట్రపూరితంగా తనపై ఆరోపణలు చేయాలని ఉద్దేశంతో వీడియోను వైరల్ చేస్తూ తనని బధనామ్ చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని గంగ పుత్రులు ఎవరు నమ్మవద్దు అని కోరారు. నేను ఎటువంటి వ్యక్తినో మీరు గత పదిహేను సంవత్సరాలుగా చూస్తున్నారని, నేను నియోజకవర్గ ప్రజలతో కుల, మతాలకు అతీతంగా కలుపుకుపోయే వ్యక్తిగా, మీ అందరికీ సుపరిచితుడిగా ఉంటూ ఒక కుటుంబ సభ్యులు లాగా మెలిగాను, కానీ ఏ ఒక్కరిపై ఆరోపణలు చేయలేదని దీనిని నియోజకవర్గ గంగపుత్రులు నమ్మవద్దని కోరారు.

# సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నా ఆడెపు కమల మధు

**సూర్య కోరుట్ల రూరల్**



ఎన్నికల సమయం దగ్గర పడడంతో కోరుట్ల నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించాలని పట్టణంలోని 15 వార్డు లో కౌన్సిలర్ ఆడెపు కమల మధు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని అధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఆమె కోరారు. వార్డు ప్రజలు, పాల్గొనడం జరిగింది.

# ఒకే ఇంటి నెంబర్ పై రెండు ఓట్ల

**సూర్య, కోరుట్ల టౌన్**

రానున్న సాధారణ ఎన్నికల్లో ఒకే ఇంటి నెంబర్ పై ఒకే వ్యక్తికీ రెండు ఓట్లు కేటాయించింది. వివరాల్లోకీ వెళ్తే పట్టణంలోని వార్డు రోడ్ ఇంటి నెంబర్ 1-1-1372 చెందిన పచ్చిపాలా శ్రీనాథ్ కు సీరియల్ నెంబర్ 1051, 1052లతో ఓటర్ లిస్ట్ లో పేరు రాగ ఇపిక్ నెంబర్ లు మాత్రం వేరు వేరుగా రావడంతో ఓటర్ ముక్కున వేలేసుకుంటున్నాడు.



# ప్రభుత్వ ఏర్పాటు తర్వాత రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తాం

## బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ ఏర్పాటు తర్వాత రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తాం అని జగిత్యాల బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం ఒడ్డెర కాలనీ, జగిత్యాల అర్బన్ మండలంలోని అంబర్ పెట్ గ్రామాల్లో సోమవారం పర్యటించి కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దొడ్డు బియ్యం దుర్వినియోగం అవుతున్నాయనే ఉద్దేశ్యంతో ప్రతి పేదకు బియ్యం ఉపయోగపడాలనే సదుద్దేశ్యంతో సీఎం కేసీఆర్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించేందుకు నిర్ణయం తీసుకున్నా రన్నారు. పెంబట్ల-రంగపేట గ్రామాల మధ్య గ్రామాల మధ్య నీటి విషయమై గతంలో గొడవలు జరిగేవన్నారు. జీవన్‌రెడ్డి చెబుతున్నవన్నీ అబద్దాలేనని, అతడి మాటలు నమ్మద్దన్నారు.



పెంబట్ల జగిత్యాల నియోజకవర్గంలో, రంగపేట బుగ్గారం నియోజకవర్గంలో ఉండేదని, రెండు గ్రామాల నీటి సమస్యను ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు రెండు గ్రామాలు జగిత్యాల నియోజకవర్గంలోకి వచ్చాయని, కెనాల్ నుండి రంగపేట చెరువులోకి పైపు లైను వేయించడంతో రంగపేట తుమ్మల చెరువు, పెద్ద చెరువు నిండి కింద ఉన్న పెంబట్ల వరకు నీరు చేరుతుందని, తద్వారా రెండు గ్రామాల మధ్య ఉన్న నీటి సమస్యను పరిష్కరించానన్నారు. ఈ ఒక్క చర్య వల్ల రంగపేట, పెంబట్ల, కోనాపూర్ గ్రామాలు, ఒడ్డెర కాలనీలకు నీటి సమస్య తీరిందన్నారు. జీవన్‌రెడ్డి అమ్మమ్మ గ్రామమైన అర్పపెల్లి- తక్కల్లపెల్లి గ్రామాల మధ్య సైతం నీటి కోసం సమస్యలుండేవని, చెక్‌డ్యాం కట్టడంతో మొండికుంట, పట్లేల్లకుంటలు నిండుకున్న యన్నారు. అనంతారం, లక్ష్మీపూర్-జాబితా పూర్‌ల వద్ద సైతం చెక్‌డ్యాంలు కట్టించా మన్నారు. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశాను. సంక్షేమ పథకాలను గడపగ డపకు అందించామని, 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకుఓటేసి భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సురేందర్ రావు,సర్పంచ్ లు గంగా ధర్, రాజమణి గంగాధర్, ఎంపీటీసీ శ్రీనివాస్, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి,శేకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఆదిరెడ్డి, స్వామి రెడ్డి,సూర రెడ్డి, నారాయణ, మల్లేశం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల కిందటే ఊరిడిసి పోయిన మక్కాన్ సింగ్ కు ఎన్నికలప్పుడే ఊరు గుర్తుకు వస్తది

**- ఎమ్మెల్యేగా చందర్ ను గెలిపించుకుంటేనే రామగుండంకు భవిష్యత్తు - బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కౌశిక హరి**

**సూర్య-గోదావరిఖని:**



30 ఏళ్ల కిందట రామగుండం ఊరు నుండి వెళ్లిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు ఎన్నికలు రాగానే ఊరు పై ఎక్కడి లేని ప్రేమ గుర్తుకు వస్తుందని, ఎన్నికల అయిపోయాక మళ్ళీ ఊరు నుంచి వెళ్లిపోవడం పదేళ్లుగా జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కౌశిక హరి అన్నారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ తో కలిసి ఆయన మాట్లాడారు. రామగుండం నియోజక ంవర్గంలో 2014 ముందు పోటీ చేసే అభ్యర్థుల మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉండేదని, కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కి చెందిన సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చందర్ పై సోషల్ దాడులు చేయడం పట్ల హరి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గెలుస్తామనే నమ్మకం ఉన్నప్పుడు ఎందుకీ ఉలిక్కి పాట్లు, వ్యక్తిత్వం పై నెగిటివ్ ప్రచారం చేయడం మంచి సంప్రదాయం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రామగుండం నియోజక ్వర్గంలో వ్యవహరిస్తున్న తీరు చిల్లరగా ఉందని, 2000 రూపాయల నోటుకు ఒక అభ్యర్థి బొమ్మ పెట్టి ప్రజలకు పంచడం హేయమైన చర్య అని ఖండించారు. 30 ఏళ్ల కిందట ఊరు విడిచిపెట్టి పోయిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు రామగుండం ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం విషయాల్లో, ఇతరాత్ర ఈ ప్రాంతానికి సంబంధించిన ఏ అంశాలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్ పాత్ర ఏక్కడ కూడా లేదని, అటువంటి నాయకుడు ఓట్ల కోసం పడుతున్న పాట్లు చూస్తుంటే, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తనకు అసహ్యం వేస్తుందని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ నాయకుడు చందర్ అనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అలాంటి నాయకుని పై ఆంధ్ర ప్రాంతానికి చెందిన సోషల్ మీడియా వేదికగా దాడులు చేయడాన్ని రామగుండం ప్రజలు ఖండించాలని కోరారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇక్కడికి వచ్చి ప్రశాంతంగా ఉన్న రామగుండం నియోజక వర్గంలో అలజడి సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, నియోజకవర్గ ప్రజల బతుకులు మారాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని, అంటే రామగుండం నియోజకవర్గంలో చందర్‌ను గెలిపించుకోవాలని హరి సూచించారు. మంత్రి కేటీఆర్ గోదావరిఖని పట్టణంలో నిర్వహించిన సభలో చందర్ ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని చెప్పిన మాటలను హరి గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చందర్‌ను గెలిపించుకుంటేనే రామగుం డంకు భవిష్యత్తు అనే విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## ఎక్లాస్పూర్ లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**సూర్య మంథని రూరల్**



మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్లాస్పుర్ గ్రామం లో సోమవారం మంథని సీఐ జి సతీష్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్స్ గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా, శాంతి భద్రతలను కాపాడుతూ శాంతియుత వాతావరణం లో ఎలక్షన్స్ సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో మంథని సిఐ జి సతీష్ , రామగిరి ఎస్ఐలు కటికే రవి ప్రసాద్, మంథని ముత్తారం ఎస్సై ఏ మధుసూదన్ రావు, మంథని ఎస్ఐ లు కిరణ్, రాణి , బందో బస్త నిమిత్తం వచ్చిన ముగ్గురు ఎస్ఐ లు, 50 కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది మంథని పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## యేసుక్రీస్తు జన్మతోనే మానవాళికి పాప విమోచన

**- పాస్టర్ వల్లూరిప్రభాకర్**

**సూర్య మంథని**



సోమవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో మంథని మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవులందరి పాపాలు క్షమించడానికే ఈ లోకంలో మానవ అవతారిగా కన్య మరియ గర్భంలో జన్మించాడని, కామ, కోద, మద, మత్సరాలు లేకుండా జీవించి మానవులందరికీ ప్రేమను పంచాడన్నారు. మానవులందరి పాప పరిహారార్థమే యేసుక్రీస్తు సిలువ మరణం పొంది త్యాగమూర్తిగా నిలిచాడన్నారు. క్రిస్మస్ వేడుకలను వాడ వాడలా జరుపుతూ యేసుక్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను వివరిస్తూ నేల రోజుల పాటు జరుగనున్న క్రిస్మస్ ఉత్సవాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ కు మంథని నియోజక వర్గ పాస్టర్ల అసోసియేషన్ మద్దతు ప్రకటిస్తుందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆయన విజయం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ కార్యదర్శి కాంపల్లి దాస్ సహాయ కార్యదర్శి సాత్విక్, సీయోను సంఘాల పాస్టర్లు మంథని మార్క్ పెండ్లి ప్రసన్నకుమార్ కలువల సామ్యూల్ అజ్మీరా దయారాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా లక్ష్మీ నృసింహ స్వామి కల్యాణం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవుని పల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం సోమవారం వైభవోపేతంగా జరిపించారు. ఉత్సవ విగ్రహాలను అలంకరించి స్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా అర్చకుల సమక్షంలో నిర్వహించారు. భక్తులందరూ అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, ఆలయ కార్యని ర్వాహక అధికారి శంకర్, సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ లక్ష్మయ్య, అర్చకులు లక్ష్మీనర సిం హాచార్యులు, శ్రీకాంత్ చార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు జన్మతోనే మానవాళికి పాప విమోచన

**సూర్య మంథని**



యేసుక్రీస్తు కన్య మరియ గర్భంలో జన్మించడం ద్వారానే లోకానికి రక్షణ, పాప క్షమాపణ దొరికిందని మంథని నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు వల్లూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో మంథని మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవులందరి పాపాలు క్షమించడానికే ఈ లోకంలో మానవ అవతారిగా కన్య మరియ గర్భంలో జన్మించాడని, కామ, కోద, మద, మత్సరాలు లేకుండా జీవించి మానవులందరికీ ప్రేమను పంచాడన్నారు. మానవులందరి పాప పరిహారార్థమే యేసుక్రీస్తు సిలువ మరణం పొంది త్యాగమూర్తిగా నిలిచాడన్నారు. క్రిస్మస్ వేడుకలను వాడ వాడలా జరుపుతూ యేసుక్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను వివరిస్తూ నేల రోజుల పాటు జరుగనున్న క్రిస్మస్ ఉత్సవాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ కు మంథని నియోజక వర్గ పాస్టర్ల అసోసియేషన్ మద్దతు ప్రకటిస్తుందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆయన విజయం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ కార్యదర్శి కాంపల్లి దాస్, సహాయ కార్యదర్శి సాత్విక్, సీయోను సంఘాల పాస్టర్లు మంథని మార్క్, పెండ్లి ప్రసన్నకుమార్, కలువల సామ్యూల్, అజ్మీర దయారాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**సూర్య మంథని రూరల్**



మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. సోమవారం మంథని మండలం భట్టువల్లి గ్రామనికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి భీఆర్ ఎస్ పార్టీ లోకి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బట్టుపల్లి గ్రామ సర్పంచ్ బందెల లక్ష్మణ్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు

**సూర్య - సుల్తానాబాద్**



కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. సుల్తానాబాద్ పట్టణంలోని శివాలయం, గుడిమిట్ట పల్లి సాంభశివాలయంతో పాటు పలు గ్రామాల ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. తెల్లవారుజామునే మహిళలు ఆలయానికి చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు.

## మధన్న గెలుపుకు మావంతు సాయం

**సూర్య మంథని**



అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, బహుజన నాయకుడు పుట్ట మధూకర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారానికి మా వంతుసాయం అందిస్తామంటూ పలువురు ముందుకు వస్తున్నారు. మంథని మండలం మల్లెపల్లికి చెందిన ఎరుకల లక్ష్మి రెండురోజుల క్రితం పదివేల సాయం అందించగా తాజాగా మహముత్తారం మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శ్రీపతి సురేష్‌గౌడ్ రూ.10,116, పీఏసీఎస్ డైరెక్టర్ అజ్మీర సుజాత రూ.500, కార్యకర్తలు దారవత్ వనిత రూ. 500, భూక్య వీరమ్మ రూ. 500ల సాయం అందజేశారు. మహాముత్తారం మండలంలోజరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను కలిసి తమవంతు సాయంగా అందజేశారు.

## సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పై కేసు నమోదు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పై కేసు నమోదు అయినట్టు మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమాన్ నాయక్ తెలిపారు. ఈ నెల 15న మైదంబండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించకుండా బిఆర్ఎస్ పార్టీలో చేర్పిస్తూ, బిఆర్ఎస్ కండువాలు కప్పడం చట్ట విరుద్ధం ఆ మేరకు అందిన ఫిర్యాదుపై ఆయనపై క్రైం నెంబర్ 169/2023, ఐపీసీ 188 సెక్షన్ ల క్రింద కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరక్టర్, ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పై ముత్తారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ పిర్యాదు మేరకు కేసు నమోదు అయింది.

# ఐదేళ్లలో ఎంతో ప్రగతిని సాధించుకున్నాం

## -ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులతో మెడికల్ కళాశాల -రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ ఉద్యమంలో నుంచి పుట్టిన తనను గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకున్న రామగుండం నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించడం జరిగిందని, ఐదేళ్లలో ఎంతో అభివృద్ధిని సాధించుకున్నామని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీకాలంలో నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని, కరోనా మహమ్మారి కారణంగా కొంత అభివృద్ధికి ఆటంకం జరిగిందని చెప్పారు. నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కళ అయిన మెడికల్ కళాశాల ఒక దశలో ఇక్కడికి రాదు అనుకున్న సమయంలో, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో తాను పట్టు పడడంతో జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలలో గోదావరిఖని పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా సబ్ రిజిస్టార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ మాంజూరు చేయించుకోవడంతో పాటు, ఐటీ, ఇండస్ట్రియల్ పార్క్ కు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని చెప్పుకొచ్చారు. దీంతో ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరిఖని పట్టణంలో నిర్వహించిన సభలో రామగుండంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తారని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. సింగరేణి, ఎన్టీపీసీ



సంస్థల సహకారంతో చిన్న, మధ్య తరహా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకై 6 నెలలకు ఒకసారి విజయమ్మ ఫౌండేషన్ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తానని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం వరంగల్ టెక్స్ టైల్స్ కు అనుబంధంగా రెడీమేడ్ దుస్తుల తయారీ కేంద్రం ఏర్పాటు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటి ఉత్పత్తులను ప్రభుత్వరంగ కార్యాలయాల్లో వినియోగించేలా కృషి చేస్తారని తెలిపారు. రామగుండం బి-థర్మల్ స్టేషన్ ను ఆధునికరించి రెండు 500 మెగావాట్ల పవర్ ప్లాంట్ లను ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తానని, వర్షాకాలంలో వరద ముంపుకు రామగుండం ప్రాంతం గురి కాకుండా ఉండేందుకు గోదావరినది వెంట కరకట్ట నిర్మాణం, మురుగునీరు గోదావరిలో కలువకుండా ఎస్.టీ.పీ ల నిర్మాణం, గోదావరి తీరం వెంట ఆక్వా పరిశ్రమల ఏర్పాటు, సమ్మక్క గద్దెల వద్ద మినీ ట్యాంక్ బ్యాండ్ ఏర్పాటు చేసి, కేబుల్ బ్రిడ్జి నిర్మించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని చెప్పుకొచ్చారు. గోదావరి నది సమీపంలో హరిత హోటల్ నిర్మాణం, బి-పవర్ హౌస్ గడ్డ నుండి గంగానగర్ వరకు అండర్ పాస్ లు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, బై పాస్ ఔటర్ రింగ్ రోడ్డు, లారీ యజమానుల ఉపాధికి భంగం కలుగకుండా రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణాకు కృషి, రాముని గుండాలపై వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మించి పర్యాటక కేంద్రంగా చేయడం, జనగామ త్రిలింగ రాజరాజేశ్వరస్వామి దేవాలయానికి రూ.10 కోట్లు కేటాయించి ఆధునికరణ చేయడం, అంతర్గం, పాలకుర్తి మండలాల్లో జూనియర్ కాలేజ్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు, 2ఏ, ఫైవింక్లయిన్ మోరీల వెడల్పు చేసి పునర్నిర్మాణం చేపట్టడం , 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు, పాత్రికేయులకు ఇండ్ల స్థలాల కేటాయింపు తదితర పనులను త్వరితగతన చేపడతానని హామీ ఇచ్చారు. ఇంకా ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి ఆ పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. నవంబర్ 30 నుంచి జరగబోయే ఎన్నికల్లో మరొక్క అవకాశం కల్పిస్తే రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామగా మారుస్తానని చందర్ భరోసా ఇచ్చారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రామగుండం ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణరావు, నాయకులు కౌశిక హరి, పిటి.స్వామి, గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, జాహిద్ పాషా, గుంపుల ఓదెలుయాదవ్, చల్లగురుల మొగిలి, చిప్ప రాజేశం, అదర్ సండే సమ్మారావు, నాగభూషణం, అనుముల కళావతి, స్వాతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంతోపాటు రామాజీపేట్ భూపతిపూర్ కొత్తపేట ఇటిక్యాల అల్లిపూర్ తదితర గ్రామాల్లోని ఆలయాలలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో,కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో,రామాజీపేట్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో,భూపతిపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో, ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో సోమవారం మహిళలు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దీపోత్సవం నిర్వహించారు. రాయికల్ మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు,మహిళలు,సంఘ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమే...

## - కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే.

## - కేంద్ర హోంమంత్రి అమిత్ షా.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణలో జరిగే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని అమిత్ షా అన్నారు. సోమవారం పెద్ద పెల్లిలో ఏర్పాటు చేసిన రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు. కేసిఆర్ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపుతామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లేనని అన్నారు. తెలంగాణలో ఆ మూడు పార్టీలను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. అధికారంలోకి రాగానే పేద కుటుంబాలకు ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. రైతులకు మేలు జరిగేలా వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 3100 మద్దతు ధర చెల్లిస్తామని పేర్కొన్నారు. అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడు దర్శనం ప్రజలకు ఉచితంగా కల్పిస్తామని తెలిపారు. ప్రజలు ఆలోచించి బీజేపీకి ఓటేయాలని కోరారు. అంతకుముందు కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద అమిత్ షాకు పార్టీ శ్రేణులు ఘణ స్వాగతం పలికారు. పెద్దపల్లి కమాన్ నుండి జెండా చౌరస్తా వరకు రోడ్ షోలో అమిత్ షా పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రామగుండం సీపీ రెమో రాజేశ్వరి నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు రావుల రాజేందర్, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ రోడ్ షోలో కిక్కిరిసిన జనం

## - గులాబీ వనంగా మారిన హుజురాబాద్

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల ప్రచార భాగంలో సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోకు జనం భారీగా తరలిరావడంతో హుజురాబాద్ పట్టణం గులాబీ వనంగా మారిపోయింది. హుజురాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గెలుపు కోసం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో ను హుజురాబాద్ లో ఏర్పాటు చేయగా టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలను, అభిమానులను భారీ సంఖ్యలో తరలించారు. అనుకున్న సమయానికి అన్న కొంత ఆలస్యంగా వచ్చిన కేటీఆర్ రోడ్ షోలో పాల్గొనడానికి జనం భారీ ఎత్తున తరలి రావడంతో సూపర్ బజార్ రోడ్డు లోని నాలుగు వైపులా రోడ్లు జనంతో కిక్కిరిసిపోయాయి. సూపర్ బజార్ రోడ్డు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు మరోవైపు వివేకానంద విగ్రహం వరకు జనం ఉండడమే కాకుండా మేడలపై, బంగ్లాలపై నిల్చున్నారు. ఈ రోడ్ షో లో అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. పాడి శాలిని రెడ్డి సైతం తన భర్తకు ఓటు వేయాలని, ఒక్క అవకాశం ఇవ్వాలని.... ఆడబిడ్డగా కొంగుచాసి



అడుగుతున్న ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ధూమ్ ధాం పాటలకు.... రామక్క.... పాటలకు జనం నుండి విపరీతమైన స్పందన వచ్చింది. రోడ్డుపైనే టిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. కేటీఆర్ ప్రసంగిస్తుండగా ప్రజల నుండి మంచి రెస్పాన్స్ రావడంతో టీఆర్ఎస్ నాయకులు సంతోషంలో మునిగిపోయారు.

# హుజురాబాద్ లో పెరుగుతున్న మహిళా ఓటర్లు

## కీలకం కానున్న మహిళ ఓటర్లు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో ఏడాది కి ఏడాది మహిళా ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. దీంతో హుజురాబాద్ నియోజకవర్గంలో తీర్పు లో మహిళల ఓట్లే కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలు ఉన్నాయి.



కమలాపూర్ మండలం హన్మకొండ జిల్లాలో ఉంది. 2018లో పురుషుల సంఖ్య 1,04,592. మహిళల సంఖ్య 1,04,615. ట్రాన్స్ జెండర్లు 17 మంది. మొత్తం హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య రెండు లక్షల 9 వేల 924. కాగా ఏడాది కేవలం 23 మంది మాత్రమే తేడా ఉంది. అదే 2021 వ సంవత్సరంలో పురుషుల సంఖ్య 1,17, 552 కాగా మహిళల సంఖ్య 1,18,716 ఉన్నారు. ఎన్నారైలు 14 మంది ఉండగా సర్వీస్ ఓటర్లు 147 మంది. ట్రాన్స్ జెండర్లు ఒకరు ఉన్నారు. మొత్తం 2 లక్షల 36,430 మంది ఓటర్లు. ఈ ఏడాది మహిళలకు పురుషులకు 1164 మంది తేడా ఉంది. 2023 ఎన్నికల్లో హుజురాబాద్ ఓటర్ల సంఖ్య 2 లక్షల 49 వేల 550 మంది కాగా అందులో




పురుషుల సంఖ్య 1,21,809 మహిళల సంఖ్య 1,27, 743 ఉంది. ట్రాన్స్ జెండర్లు ఆరుగురు కలరు. మహిళలకు, పురుషులకు మధ్య తేడా 5934 మంది కలరు. కాగా మరికొన్ని చేర్పులు మార్పులు అనంతరం హుజురాబాద్ ఓటర్ల సంఖ్య రెండు లక్షల 44, 514, ఇందులో పురుషులు 1,19,676, మహిళల సంఖ్య 1,24,833 మంది ఉన్నారు. ఏది ఏమైనా హుజురాబాద్ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుంది.

# నేటి సాయంత్రం ఐదు గంటలకే ప్రచారాలు బంద్

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ నెల 28 వ తేదీ సాయంత్రం 05.00 గంటల కు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ముగించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగింపుకు 48 గంటల ముందే రాష్ట్రమంతటా 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు.. సమా వేశాలు, ఇంటింటి ప్రచారం లాంటివి చేయవద్దని సూచించారు.ఎన్నికల కమిషన్ నిబంధనలో ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 5:00 నుంచి సైలెన్స్ పిరియడ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 వరకు సైలెంట్ పీరియడ్లో టీవీ, సోషల్ మీడియాలో ప్రకటనలకు, ప్రచారానికి అనుమతి లేదన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఎలాంటి సర్వేలు, ఒపినియన్ పోల్స్ , నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్చలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని,దిన పత్రికల్లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ) ముందస్తు అనుమతి ఉండాలన్నారు. ఎవరైనా వ్యక్తులు లేదా పార్టీలు ఎగ్జిట్ పోల్ నిర్వహించడం, ఫలితాల వివరాలను వెల్లనించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లడం నిషేధించినందున అట్టి ఉత్తర్వులను ఉల్లంఘించిన ఎలక్ట్రో రోల్ చట్టం ప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 1(%ఎ%) ప్రకారం సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 సాయంత్రం ఐదు గంటలకు ముందు 48 గంటలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం, ఒపీనియన్ పోల్ లేదా ఇతర పోల్ సర్వేల ఫలితాలను ప్రదర్శించడం పై



ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో మద్యం విక్రయాలకు పూర్తిగా నిషేధించడం జరిగిందని, మద్యం షాపులు బార్లు రెస్టారెంట్లు ఆ సమయంలో విక్రయాలు జరపరాదని కార్యకలాపాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వేరే నియోజక వర్గం నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఉండకూ డదని, లాడ్జ్, గెస్ట్ హౌస్లు, హోటల్లో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు 28న సాయంత్రం 5లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలన్నారు.

**-పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రింట్ మీడియా లో ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరి**

ఈ నెల 29,30 తేదీలలో అనగా పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రింట్ మీడియాలో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ) ముందస్తు అనుమతి తప్పనిసరిగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.




## బిఆర్ఎస్ ప్రచారహోరు

**సూర్య సిరిసిల్ల టౌన్**



గడపగడపకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రెండో వార్డ్ కౌన్సిలర్ రాపెల్లి దిగంబర్, రాష్ట్ర నాయకులు చేకూరి నాగరాజు, వార్డు అధ్యక్షులు పత్తిపాక రఘునందన్,పాటి కుమార్ రాజ్,దూస అశోక్,కూరపాటి మనోహర్,వార్డు సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం

**సూర్య చందుర్తి02**

చందుర్తి మండలం రామన్నపేట అటవీ ప్రాంతంలో కొలవై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరము స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల పూజ భజన కార్యక్రమాలతో స్వామివారి కల్యాణము కనుల పండుగగా రామన్నపేట గ్రామం తో పాటు చందుర్తి గ్రామ ప్రజలు జాతరగా జరుపుకుంటారు ఈ సందర్భంగా వేద బ్రాహ్మణ పండితులు హాయచిత్తుల పవన్ కుమార్ శ్రావణులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణం జరపగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ దుమ్మ అంజయ్య ఆలయ కమిటీ సభ్యులు పోతరాజు తిరుపతి పోతరాజు నాగేష్ తిప్పని అజయ్ భూర్లఅజయ్ చింతం దేవయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం రామన్నపేట గ్రామ ప్రజలతోపాటు చందుర్తి తిమ్మాపూర్ అసిరెడ్డి పల్లె గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 1676 మంది ఉద్యోగులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకూ ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది 1676 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెలిసిటేషన్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యవసర సర్వీసులో ఉన్న సిబ్బంది మొత్తం 39 మంది గాను 7 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ నెల 29 వ తేదీ వరకూ సిరిసిల్ల, వేములవాడ ఫెలిసిటేషన్ కేంద్రాలలో ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.అత్యవసర సర్వీసులోకి వచ్చే జర్నలిస్టుల కేటగిరీలో జిల్లాలో ఇద్దరు జర్నలిస్ట్ లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జిల్లాలో హోమ్ ఓటింగ్ కి అనూహ్య స్పందన

**- హోమ్ ఓటింగ్ పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక దృష్టి.**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో హోం ఓటింగ్ మంగళవారం నుండి శనివారం వరకు 6 రోజుల పాటు అధికారులు హోం ఓటింగ్ కు అవకాశం కల్పించారు.ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కు పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. జిల్లాలో హోమ్ ఓటింగ్ పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక దృష్టి పెట్టారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోనీ వేములవాడ ,సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న మొత్తం 1028 మందికి గానూ 944 మంది ( 92 శాతం) ఇంటి వద్ద నుంచి ఓటు సద్వినియోగం చేసుకున్నారు. హోమ్ ఓటింగ్ కోసం సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 5, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 9 బృందాలను ఏర్పాటు చేసి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బృందాలు ఇంటింటికీ వెళ్లి హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఇంటి వద్ద సాధారణ పోలింగ్ కేంద్రం మాదిరి ఏర్పాటు చేసి హోమ్ ఓటింగ్ కు అవకాశం కల్పించారు. ఇంటి వద్దకే వచ్చి ఓటు హక్కు కల్పించడం పట్ల వయోవృద్ధులు, వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు.



## క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సూర్య తంగళ్లపల్లి**



తంగలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన తంగ లపల్లి, మండేపల్లి, ఇంది రమ్మ కాలనీ, లను డిఎస్పీ, ఎస్.ఐలతో కలసి పరిశీ లించి, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయ వలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు,నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాల గురి చేసిన భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి,ఎస్. ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతర

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు స్వామి వారి తిరునాళ్ళ (జాతర), నాగవెళ్ళి మహోత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తిరునాళ్ళ (జాతర) సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు భక్త జనంతో కోళాహలంగా మారాయి. ఆలయం



నుండి స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలను మేళతాళాల మధ్య పల్లకిలో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి కోవెల వద్ద తిరునాళ్ళ (జాతర)కు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ కొమిరి శంకర్ తెలిపారు. జాతర సందర్భంగా వచ్చిన భక్తుల కొరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. స్వామి వారిని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రజాప్రతినిధులు దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు ప్రజలకు ఏళ్ల వేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. సాయంత్రం స్వామి వారి నాగవెళ్ళి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు,



ప్రజాప్రతినిధులు హాజరై స్వామి వారి నాగవెళ్ళిని కనులారా తిలకించారు. రాత్రి నిత్యవైష్ణవులచే ఏర్పాటు చేసిన యక్షగాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరునాళ్ళకు రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయం వద్ద జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్ఐ రాజేష్, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రైతు బంధును ఆపిన కాంగ్రెస్ పార్టీని బొందపెట్టండి

**- రైతుల నోటికాడి ముద్దను కాంగ్రెస్ పార్టీ లాగిపారేసిందన్న..మంత్రి కేటీఆర్**

**- వెల్గటూర్ లో కేటీఆర్ రోడ్ షో..భారీగా తరలివచ్చిన జనం.. - హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన మంత్రి కొప్పుల**

**సూర్య వెల్గటూర్**

రైతు బంధును ఆపిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. అంతకుముందు వెల్గటూర్ లో రోడ్ షో కు విచ్చేసిన ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కు మంత్రి కొప్పుల ఘన స్వాగతం పలికారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో భారీ గా తరలి వచ్చిన జనాన్ని ఉద్దేశించి మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఓటమి భయంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదుతో బీజేపీ ఢిల్లీలో కుట్ర చేసి కేంద్ర ఎన్నికల సంఘం నుండి తిరిగి రైతుబంధును వేయకుండా ఆదేశాలు ఇప్పించారని రైతుల నోటి దగ్గర ముద్దను కాంగ్రెస్ పార్టీ లాగిపారేసిందని. వారికి తగిన గుణపాఠం చెప్పాల న్నారు.రైతు బంధు రైతుకిస్తే కౌలు దారుకివ్వమని కౌలుదా రుకిస్తే రైతుకిచ్చేది లేదని పీసీసీ చీఫ్ ప్రకటిం చడాని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇవ్వా లని కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అడుగుతున్న రని.11 సార్లు అవకాశం ఇస్తే,



తాగునీరు, సాగునీరు ఇవ్వలేదు, కరెంట్, పెనీషన్లు ఇవ్వలే సంక్షేమం సక్కగా చేయకుండా జేవీవితాలను ఆగం చేశారని విమర్శించారు. రైతుల ను ఆగం చేసిందని,మన బతుకుల ను నాశనం చేసిందని తెలంగాణ ను బొంద్ పెట్టే ప్రయత్నం చేసి 55 ఏళ్ళు మన పిల్లల్ని సావగొట్టి.తెలంగాణ ఇవ్వకుండా వందల మంది ప్రాణాలు తీసింది తెలంగాణ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 1956లో ఒక తప్పు చేస్తే 58 ఏళ్ల మనలని వెంటాడిందని. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ రని గెలిపిస్తే డిసెంబర్ 3 తర్వాత ప్రతి మహిళకు మూడు వేల రూపాయలు అందుతాయన్నారు. 400 రూపాయ లకే సిలిం డర్ అందిస్తామని, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికీ సన్న బియ్యంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా అందిస్తామన్నారు. తాము ఎకరానికి 10 వేలు ఇస్తున్నామని,కానీ మాత్రం భూమి తో సంబంధం లేకుండా రైతుకు 15 వేలు మాత్రమే ఇస్తానని చెపుతోందని మంత్రి వివరిం చారు. గాడిదలకు గడ్డి వేస్తే అవులకు పాలు వస్తాయా..మూడు గంటల కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్ కు ఓటు వేస్తారో 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారో ప్రజలే



నిర్ణయించుకోవాలని.దొంగ హామిలిచ్చే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న కొప్పుల ఈశ్వర్ కి మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రోడ్ షో లో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ కున్నమల్ల లక్ష్మి లింగయ్య, జడ్పీటిసి లు బి సుధారాణి రామస్వామి, బాధినేని రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్,గంధ్ర రంగారావు, పోనుగోటి రాంమోహన్ రావు,గంధ్ర విష్ణు వర్ధన్ రావు,రంగారావు,కనపర్తి సుధాకర్ రావు,గంగుల అశోక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లూరి రాంచెందర్ గౌడ్,మూగల సత్యం, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,పట్టణ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షుడు గుండ జగదీశ్వర్, ఎస్సి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల సురేష్, తో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బి అర్ ఎస్,కాంగ్రెస్ కు ఓటు వేస్తే కుటుంబ వ్యక్తి సి ఏం అవుతాడని.బిజెపి కి ఓటు వేస్తే బి సు సి ఎం అవుతాడని తెలిపారు హుజూరాబాద్ నియోజక వర్గం నుండి ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని. పేదల తరుపున మాట్లాడినందుకే సి ఎం కేసీఆర్ ఈటల పై కక్ష్య పెంచుకొని పార్టీ నుండి బయటకి పంపారని అన్నారు బి అర్ ఎస్ ,కాంగ్రెస్ మధ్య ఒప్పదం జరిగింది రాష్ట్రం లో కేసీఆర్ ను సి ఎం కేంద్రం లో రాహుల్ ను పి ఏం చేయాలని అనుకుంటున్నారని కానీ 2024 లో కూడా మోడీ ఏ ప్రధానమంత్రి అవుతారని తెలిపారు కాంగ్రెస్,బి అర్ ఎస్,ఎం ఐ ఎం మూడు పార్టీలు ఒక్కటే అన్నారు రాష్ట్రం లో ముస్లిం లకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్ తీసివేస్తామని స్పష్టం చేశారు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం లక్షల ఇచ్చిందని రైతుల ధాన్యానికి మద్దతు ధర 3100 ఇచ్చి ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జడ్పిటిసి శ్రీ రామ్ శ్యామ్ పాడి ఉదయానంద్ రెడ్డి ఈటల జమునారెడ్డి తో పాటు పలువురు జిల్లా మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్లను ప్రసారం చేయడం నిషేధం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలను సందర్భంగా పోలింగ్ కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్ లో రాజకీయ పరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు 48 గంటల ముందు అనగా 28.11.2023 సాయంత్రం 5.00 గంటల నుండి 30.11.2023 సాయంత్రం 5.00 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ లో రాజకీయపరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారాలను ఎన్నికల కమిషన్ నిలుపుదల చేయవలసిందిగా ఆదేశించిందని అందులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోటీలో అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపరాదని తెలిపారు. అభ్యంతరమైన ఎస్ఎంఎస్ లను పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ ఆదేశాల మేరకు పంపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఎస్ఎంఎస్లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోల్కుగయ్యడానికి నిర్ణయించిన 48 గంటల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గల ఎస్ఎంఎస్ ప్రచారాలను నిషేధించాలని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ ఆదేశాలపై అప్రమత్తంగా ఉంటూ తేదీ 28.11.2023 సాయంత్రం 5.00 గంటల నుండి 30.1.2023 సాయంత్రం 5.00 గంటల పోల్ ముగసే వరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని పేర్కొన్నారు.

# ఎదిగినోన్ని ఎదిగినట్లు ఖతం చేసేందుకు చూస్తాండ్లు

**- నిజాలేమిటి...అబద్దాలేమిటని ప్రజలు చర్చించుకోవాలే - నా సేవలు...నేను చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కన్పిస్తది**

**- నన్ను కాపాడుకుంటే మీ బిడ్డల భవిష్యత్కు భరోసా ఉంటది - ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం నా చిరకాల స్వప్నం..**

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

**సూర్య మంథని రూరల్**

మంథని నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరి పాలన చేసిన ఒక్క కుటుంబం ఒక బీసీ బిడ్డగా ఎదిగినోళ్లను ఎదిగినట్లు ఖతం చేసేందుకు చూస్తున్నారని, రాజకీయంగా ఎవరిని ఎదగకు ండా అణిచి వేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం మం థని మండలం గుంజపడుగు, నాగారం, ఆరెంద గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థికి బ్రహ్మారథం పట్టారు. ఊరి పొలిమేరల్లోనే ఘన స్వాగతం పలికి ప్రదర్శనగా ప్రదాన కూడలి వరకు తీసుకెళ్లారు. మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో ఈ ప్రాంత ప్రజలు గోస పడ్డారని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి ,సంక్షేమాన్ని పట్టించుకోకుండా కేవలం పదవులు కోసమే ఆరాటపడ్డారని ఆయన విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి పని కోసం పోతే మా ప్రభుత్వం లేదని మాట దాటేశాడని, మళ్లీ మనం ఓట్లు వేస్తే ఏం పనిచేస్తాడని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చి ఓట్ల కోసం నోట్ల సంచులు తీసుకువచ్చి ప్రజలను మభ్యపెట్టడం అలవాటుగా మారిపోయిందన్నారు. ేత 15ఏండ్లుగా తనను రౌడీ, గుండా, అవినీతి పరుడని ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేశారని, వాళ్లు ఆరోపించిన ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని ఆయన అన్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసం ప్రజలను తప్పుతోవ పట్టించేలా అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన



వివరించారు. ఈనాటి వరకు మీ కళ్ల ముందే తాను చేసిన అభివృద్ధి, సేవలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఐదేండ్లు కాంగ్రెస అభ్యర్థికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కనీసం ఏ ఆడబిడ్డ పెండ్లికైనా పుస్తె మట్టెలు ఇచ్చాడా, ఓ బీదబిడ్డ చదువుకు రూపాయి సాయం చేశాడా అని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఈనాడు నన్ను కాపాడుకుంటే రేపటి తరాల భవిష్యత్ బాగుంటుందని, తన తర్వాత ఎవరైనా రాజకీయంగా ఎదిగేఅవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తాను ఒక్కడినే పదవిలో ఉండకూడదని, తనవెంట తిరిగేవాళ్లు సైతం పదవుల్లో ఉండి గౌరవించబడాలని ఆలోచించే వ్యక్తినని, ఈ క్రమంలోనే గరీబు బిడ్డలని ఆదరించి అక్కున చేర్చుకుంటే నమ్మించి మోసం చేశారని, పార్టీలో ఉన్నప్పుడు తనను దేవుడని గొప్పలు చెప్పినోళ్లు ఈనాడు పార్టీ మారి తనను బదనాం చేస్తున్నారని, లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రామగిరికి చెందిన ఓ ప్రజాప్రతినిధి ఏకంగా తనను బెదిరింపులకు గురి చేసిన రికార్డులు ఉన్నాయని మీడియా ముందు చెప్పి కాంగ్రెస పార్టీలో చేరి ఐదు రోజులైనా ఒక్క రికార్డును బయటపెట్టలేదన్నారు. ప్రతి గృహిణి ఇంటి అవసరాల కోసం సౌబాగ్యలక్ష్మిపేరిట నెలకు మూడువేలు ఇవ్వడం జరుగుతుందని, అంతేకా కుండా రైతుబంధు పెట్టుబడిసాయం, పించన్ల పెంపు, నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇలా అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తామన్నారు. అంటే కేవలం ఎన్నికలు వచ్చాయంటే ఓట్ల కోసం నోట్ల సంచులతో వస్తే చాలని అనుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇటీవల మంథనికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ గుంజపడుగును మండలంగా ప్రకటిస్తానని మాట ఇచ్చారని, బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే తాను ఎమ్మెల్యేగా నెలరోజుల్లో గుంజపడుగును మండలంగా ఏర్పాటు చేయించి అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా తన చిరకాల స్వప్నమైన ఆరెంద మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని నెరవేర్చుతానని ఆయన స్పష్టం చేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఆరెందకు వెలుగులు వస్తాయని, సీఎం కేసీఆర్ ప్రకటించిన వేయి కోట్లలో రెండువందల కోట్లు ఇక్కడే పెట్టి నిర్మాణం చేయిస్తానన్నారు. అదే విధంగా ప్రాజెక్టు బ్యాక్ వాటర్తో నష్టపోతున్న రైతులకు వందశాతం న్యాయం చేస్తానని, ఆరెంద, మల్లారం గ్రామాల్లో ముంపుకు గురవుతున్న భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇటు సంక్షేమ పథకాలు, తన సేవలు, అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్, మంథనిలో తాను ఎమ్మెల్యేగా గెలిస్తేనే సాధ్యమవుతుం దన్నారు. ఈ పనులతో పాటు గ్రామాల్లో తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి పనిని పూర్తి చేసే బాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలంతా గొప్పగా ఆలోచన చేసి తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.